# MR - 7

## సంగ్రహణాత్మక మదింపు - 1 - 2022 - 2023

## ప్రథమ భాష - తెలుగు

## పార్టు - ఎ & బి

తరగతి : 7 ] (గరిష్ఠమార్కులు : 80) [ సమయం : గం॥2.45 ని॥లు

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్నపత్రంలో (పార్ట్ ఎ & బి) రెండు విభాగాలుంటాయి.
2. పరీక్ష ప్రారంభంలోనే పార్ట్ - ఎ తో పాటు పార్ట్ - బి పేపరు కూడా ఇవ్వబడుతుంది.
3. ప్రశ్నపత్రము (పార్ట్ ఎ & బి) చదువుకోవడానికి 15ని.లు, జవాబులు రాయడానికి గం॥ 2.30 ని॥ల సమయం ఉంటుంది.
4. పార్ట్-ఎ లోని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి. పార్ట్-బి లో ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్న పత్రంలోనే రాయాలి.
5. పార్టు - ఎ లో రెండు సెక్షన్లు ఉంటాయి.
6. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.
7. సమాధానాలు స్పష్టంగా రాయాలి.

---

మార్కులు : 60 ] **పార్ట్ - ఎ** [ సమయం : 2 గం॥లు

### I. అవగాహన - ప్రతిస్పందన : (24 మార్కులు)

అ) 1. ఈ క్రింది గేయాన్ని చదివి భావం రాయండి. $1 \times 8 = 8$

నా గుండె గవాక్షాల్లోనే కాదు
మూసిన నా కనురెప్పలపై కూడా
అక్షరాలు కవాతు చేస్తుంటాయ్
నిరంతరం నిద్రాభంగం చేస్తుంటాయ్

(లేదా)

తోయంపు గురులతోడ దూగేటి శిరసు, చింత
కాయల వంటి జడల గముల తోడ
మ్రోయుచున్న కనకపు మువ్వల పాదాలతోడ
పాయక యశోదవెంట పాఱాడు శిశువూ

[ Turn Over

ఆ) క్రింది పరిచిత గద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. **4 x 1 = 4**

మేము నీడనివ్వటం మాట అటుంచి ఈ చెరువు గట్టు యిన్నేళ్లు నుంచీ వర్షానికి కరిగిపోకుండా ఉన్నదంటే దానికి కారణం భూమిలోకి మా వేళ్ళు అల్లుకోవటమే! ఈ సంగతి అతనికి తెలిసినట్లు లేదు. మా పాలూ, మా కాయలూ ఎన్నో జబ్బులను నయం చేస్తవి. ఈ సంగతి అతనికి తెలిసినట్లు లేదు. ఊళ్లో బీదవాళ్లు ఎంతమందో, నా ఆకులతో విస్తర్లు కుట్టుకొని భోజనాలు చేస్తున్నారు. ఈ సంగతి అతనికి తెలిసినట్లు లేదు. నేను పోతే నామీద నివసించే ఈ పక్షులన్నీ ఏం కావాలని ? నా వేళ్ళను పొయ్యిగా చేసుకుని వంటలు చేసుకునే బీదవాళ్లంతా ఏం కావాలి ? అన్నిటికన్నా ముఖ్యంగా మా ప్రాణాలు అతని ప్రాణాలు వంటివే గదా ? మా ప్రాణాలు తీయటానికి అతనికేం హక్కు ఉంది.

ప్రశ్నలు:

2. బీదవారు విస్తర్లుగా వేటిని ఉపయోగిస్తారు ?
3. జబ్బులను నయం చేసేవి ఏవి ?
4. మఱ్ఱిచెట్టు మీద ఏమి నివసిస్తున్నాయి ?
5. పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

ఇ) క్రింది అపరిచిత గద్యాన్ని చదివి ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు రాయండి. **4 x 1 = 4**

పైలుడనే మహర్షి తన గురుకులంలో చేరిన విద్యార్థులకు చక్కని విద్యను అందించేవాడు. కన్నబిడ్డల వలె పైలుని భార్య విద్యార్థులను చూస్తుండేది. అలా ఆశ్రమంలో ఉదంకుడనే శిష్యుడు అన్ని శాస్త్రాలను పైలుని వద్ద నేర్చుకున్నాడు. విద్యాభ్యాసం అనంతరం ఉదంకుడు గురువుగారి అనుమతితో ఇంటికి వెళ్లడానికి సిద్ధమయ్యాడు. అప్పుడు ఉదంకుడు "గురుదేవా ! తమ దయవల్ల అన్ని శాస్త్రాలు అభ్యసించాను. చివరగా గురుదక్షిణ సమర్పించడం అనేది సంప్రదాయం. గురుదక్షిణగా ఏమి సమర్పించాలో చెప్పవలసింది' అని కోరాడు. అప్పుడు పైలుడు నీలోని వినయం, బుద్ధికుశలత, సత్ప్రవర్తన, సహనం వంటి ఉత్తమ గుణాలే నాకు గురుదక్షిణ అని చెప్పాడు.

ప్రశ్నలు:

6. గురుకులంలో చక్కని విద్య అందించిన గురువు పేరు ఏమిటి ?

[ Contd... 3rd

7. పైలుని వద్ద అన్ని శాస్త్రాలు నేర్చుకున్నది ఎవరు ?

8. ఉదంకుడులోని ఉత్తమ గుణాలు ఏవి ?

9. పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

ఈ) ఈ క్రింది పరిచిత గేయాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4 x 1 = 4

ముద్దుల వ్రేళ్ళతోడ మొరవంక యుంగరాల
నిద్దపుం జేతుల పైడి బొద్దుల తోడ
అద్దపుం జెక్కులతోడ అప్ప లప్ప లని నంత
గద్దించి యశోదమేను కౌగిలించు శిశువూ

ప్రశ్నలు:

10. చిన్ని శిశువు చేతివేళ్ళకు ఏమున్నాయి ?

11. చిన్ని శిశువు చెక్కిళ్ళు ఎలా మెరుస్తున్నాయి ?

12. చిన్ని శిశువు ఎవరి దగ్గరికి వెళ్ళాడు ?

13. పై గేయానికి ఒక శీర్షిక పెట్టండి.

ఉ) క్రింది అపరిచిత పద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4 x 1 = 4

అనగననగ రాగ మతిశయిల్లుచునుండు
తినగ తినగ వేము తియ్యనుండు
సాధనమున పనులు సమకూరు ధరలోన
విశ్వదాభిరామ వినురవేమ !

ప్రశ్నలు:

14. పాడగా పాడగా ఏది అభివృద్ధి చెందుతుంది ?

15. వేపాకు ఎప్పుడు తీయగా అనిపిస్తుంది ?

16. ఎంతటి కష్టమైన పని అయినా ఎప్పుడు సాధించవచ్చు ?

17. పై పద్యానికి మకుటం ఏమిటి ?

**II. వ్యక్తీకరణ - సృజనాత్మకత : (36 మార్కులు)**

**అ) క్రింది లఘు ప్రశ్నలకు 4 లేదా 5 వాక్యాలలో జవాబులు రాయండి.** **2 x 2 = 4**

18. 'అక్షరం' పాఠం రాసిన కవి గురించి రాయండి.

19. పక్షి కథను గురించి మర్రిచెట్టు ఏమి చెప్పింది ?

**ఆ) క్రింది వ్యాసరూప ప్రశ్నలకు 8 లేక 10 వాక్యాలలో జవాబులు రాయండి.** **4 x 8 = 32**

20. "అక్షరం" గేయ సారాంశాన్ని సొంతమాటల్లో రాయండి.

(లేదా)

అన్నమయ్య చెప్పిన శిశువుకి మీరు చూసిన శిశువుకి గల పోలికలు రాయండి.

21. "మాయా కంబళి" కథ సారాంశాన్ని మీ సొంతమాటల్లో రాయండి.

(లేదా)

మర్రిచెట్టు తనకు - గ్రామానికి ఉన్న సంబంధాన్ని చెప్పిన విధానాన్ని మీ మాటల్లో రాయండి.

22. సిరిమానోత్సవం జాతర గురించి రాయండి.

(లేదా)

మతసామరస్యానికి ప్రతీక రొట్టెల పండుగ ఎందుకో రాయండి.

23. అమ్మ గొప్పతనాన్ని తెలుపుతూ వ్యాసం రాయండి.

(లేదా)

విద్యార్థులూ ! మీరు మీ ఊహాశక్తితో ఒక కథను రాయండి.

# MR - 7 A

## సంగ్రహణాత్మక మదింపు - 1 - 2022 - 2023

## ప్రథమ భాష - తెలుగు

## పార్టు - బి

తరగతి : 7 ] (గరిష్ఠమార్కులు: 20) [ సమయం : 30 ని॥లు

| విద్యా ప్రమాణాలు | అవగాహన - ప్రతిస్పందన | వ్యక్తీకరణ - సృజనాత్మకత | భాషాంశాలు | మొత్తం | గ్రేడు |
|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1 - 17 | 18 - 23 | 24 - 43 | | |
| కేటాయించిన మార్కులు | 24 | 36 | 20 | 80 | |
| పొందిన మార్కులు | | | | | |

విద్యార్థి పేరు : ........................................................................ క్రమ సంఖ్య : ..............................

విద్యార్థులకు సూచనలు :

1. ఇవ్వబడిన ప్రశ్నలకు తగిన సమాధానములు బ్రాకెట్లలో గుర్తించండి.
2. (పార్ట్-బి) కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నపత్రం నందే రాసి (పార్ట్-ఎ) సమాధాన పత్రమునకు జతచేసి ఇవ్వవలెను.

### III. భాషాంశాలు : (20 మార్కులు)

గీత గీసిన పదాలకు సరైన సమాధానాలు బ్రాకెట్లలో గుర్తించండి. 20 x 1 = 20

24. మా అమ్మ నాకు కనకముతో చేసిన గాజులు ఇచ్చింది. (అర్థాన్ని గుర్తించండి) [ ]

అ) బంగారం ఆ) ఇత్తడి

ఇ) రాగి ఈ) వెండి

25. ధనుష్ చాలా సత్తువ కలిగినవాడు. (అర్థాన్ని గుర్తించండి) [ ]

అ) సన్నగా ఆ) నీరసంగా

ఇ) శక్తి ఈ) బలహీనంగా

26. ప్రణవి కన్నులు చాలా అందంగా ఉంటాయి. (సమానార్థక పదాలు గుర్తించండి) [ ]

అ) నేస్తం, నెయ్యం ఆ) నేత్రం, నయనం

ఇ) నాసికం, నాలుక ఈ) ముఖం, రంగు

[ Turn Over

27. మా <u>తండ్రి</u> మా కోసం ఎంతో కష్టపడతారు. (సమానర్థక పదాన్ని గుర్తించండి) [ ]

అ) అమ్మ, నాన్న　　ఆ) అయ్య, అన్న
ఇ) నాన్న, అయ్య　　ఈ) అన్న, నాన్న

28. <u>చిన్న</u> అబద్ధం కూడా ఆడకూడదు. (వ్యతిరేక పదాన్ని గుర్తించండి) [ ]

అ) కొంచెం　ఆ) తక్కువ　ఇ) చిన్నది　ఈ) పెద్ద

29. ఎవరితోనూ <u>కోపం</u>గా మాట్లాడకూడదు. (వ్యతిరేక పదాన్ని గుర్తించండి) [ ]

అ) దృష్టం　ఆ) స్పష్టం　ఇ) శాంతం　ఈ) చిరాకు

30. గిరిధర్ తెల్లవారుజామున <u>నిదుర</u> లేచి చదువుకుంటాడు.
(ప్రకృతి పదాన్ని గుర్తించండి) [ ]

అ) నిద్ర　ఆ) మెలుకువ　ఇ) పండుకొను　ఈ) వదుర

31. పేదవారికి సహాయం చేసే <u>హృదయం</u> గొప్పది. (వికృతి పదాన్ని గుర్తించండి) [ ]

అ) మనసు　ఆ) ఎద　ఇ) మెదడు　ఈ) తెలివి

32. మందార పువ్వు ఎర్రగా ఉంది. (విశేషణాన్ని గుర్తించండి) [ ]

అ) మందార　ఆ) పువ్వు　ఇ) ఎర్రగా　ఈ) ఉంది

33. రమ పాటలు బాగా పాడుతుంది. (కర్తను గుర్తించండి) [ ]

అ) రమ　ఆ) పాటలు　ఇ) బాగా　ఈ) పాడుతుంది

34. క్రింది వానిలో సకర్మక వాక్యాన్ని గుర్తించండి. [ ]

అ) అమ్మ నన్ను ఆశీర్వదించింది　　ఆ) పువ్వు వికసించింది
ఇ) మర్రిచెట్టు ఏడ్చింది　　ఈ) శిశువు నవ్వుతున్నాడు

35. క్రింది వానిలో అకర్మక వాక్యాన్ని గుర్తించండి. [ ]

అ) కౌసల్య రాముని చూసి సంతోషించింది
ఆ) సుమిత్ర లక్ష్మణుని ఆశీర్వదించింది
ఇ) సూర్యుడు ఉదయిస్తున్నాడు
ఈ) శత్రుఘ్నుడు శత్రువులను జయించగలడు

[ Contd... 3rd

36. ప్రేమించుమన్నా (పదాన్ని విడదీయండి) [ ]

అ) ప్రమించ + మన్నా ఆ) ప్రేమించుము + మన్నా

ఇ) ప్రేమించు + అన్నా ఈ) ప్రేమించుము + అన్నా

37. కృష్ణుడు + అతడు (సంధి పదాలు కలపండి) [ ]

అ) కృష్ణుడతడు ఆ) కృష్ణ అతడు

ఇ) కృష్ణుడుతడు ఈ) కృష్ణుడుఅతడు

38. పెద్ద పొట్ట (విగ్రహ వాక్యం రాయండి) [ ]

అ) పెద్దది పొట్ట ఆ) పెద్దదైన పొట్ట

ఇ) పెద్ద సంఖ్య గల పొట్ట ఈ) పెద్ద, పొట్ట

39. తల్లిదండ్రులను గౌరవించాలి. (విభక్తిని గుర్తించండి) [ ]

అ) ప్రథమ ఆ) ద్వితీయ ఇ) తృతీయ ఈ) చతుర్థి

40. నాకు అన్నమయ్య కీర్తనల___ నేర్చుకోవాలని ఉంది [ ]

అ) తో ఆ) యొక్క ఇ) వలన ఈ) ను

41. శ్రేయస్సు (సొంతవాక్యం రాయండి)

______________________________

42. నిరంతరం (సొంత వాక్యం రాయండి)

______________________________

43. శిరస్సు (సొంత వాక్యం రాయండి)

______________________________